www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 5 సెప్టెంబర్ 2024 8 పేజీలు





తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

# కందిపప్పు కట్...

## ఈనెల రేషన్‌లోనూ సరఫరా చేయని ప్రభుత్వం

## బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.200 వరకూ విక్రయం

## అస్తవ్యస్తంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రజా పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తామని, ప్రక్షాళన చేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్ ఇటీవల జరిగిన సమీక్షల్లో చెప్పారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది కూటమి సర్కారు ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెడుతుందంటూ చెప్పుకొచ్చారు. అయితే ఆచరణలో పూర్తి స్థాయిలో సరుకుల పంపిణీపై దృష్టి సారించలేకపోతన్నారు. రెండు నెలలుగా రేషన్‌లో కందిపప్పు సరఫరా కావట్లేదు. గత నెలలో కొన్ని ప్రాంతాల్లో బియ్యంతో బాటు గోధుమలు, రాగి పిండి ఇవ్వగా ఈ నెలలో కేవలం బియ్యం, పంచదారతోనే సరిపెడుతున్నారు.

కాకినాడ జిల్లాలో 6,45,811 బియ్యం కార్డులుండగా 1,060 రేషన్ షాపుల పరిధిలో 420 ఎండియు వాహనాల ద్వారా నెలనెలా బియ్యం, కందిపప్పు, పంచదార పంపిణీ జరుగుతుంది. ఈనెలలో పంపిణీ చేసేందుకు 9,485 మెట్రిక్ టన్నుల బియ్యం, 276 టన్నుల పంచదారను సిద్ధం చేశారు. కందిపప్పును మాత్రం రెండు నెలలుగా ఇవ్వట్లేదు. ఒక్కో లబ్ధిదారునికి కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. ఈ లెక్కన నెలకు 600 మెట్రిక్ టన్నుల అవసరం ఉంది.

### అరకొర సరుకులకే పరిమితం


జిల్లాలో కొన్ని నెలలుగా కందిపప్పు సరఫరా పూర్తిస్థాయిలో జరగడం లేదు. రెండు నెలలుగా పూర్తిగా నిలిపివేయడంతో పేదలు పప్పునీళ్లకు కూడా దూరమయ్యారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు సరఫరా చేయాల్సిన సరుకులను ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ వస్తుంది. గతంలో టిడిపి ప్రభుత్వం క్రిస్మస్, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా అంటూ అవసరమైన సరుకులను రేషన్ షాపుల ద్వారా ఇచ్చేవారు. 2019లో వైసిపి అధికారంలోకి



వచ్చిన తర్వాత బియ్యం మాత్రమే పూర్తిస్థాయిలో ఇచ్చారు. ప్రతి నెలా కందిపప్పు అరకొరగానే పంపిణీ చేశారు. పండుగ తోపాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. ఈ ఏడాది జూన్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పౌరసరఫరాల శాఖపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా అన్ని సరుకులను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. కాని ప్రస్తుతం పరిస్థితి భిన్నంగా ఉంది. కనీసం కందిపప్పు కూడా సరఫరా చేయకపోవడంతో లబ్ధిదారుల్లో నిరాశే మిగిలింది. ఈనెల, వచ్చే నెలల్లో వినాయక చవితి, దసరా వంటి పండుగలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అన్ని రేషన్ సరుకులను ఇస్తుందని లబ్ధిదారులు ఆశిస్తున్నారు.

### బహిరంగ మార్కెట్లో కొనలేక

ప్రజలు నిత్యం వాడే కందిపప్పు నాణ్యతను బట్టి ధర రూ.160 నుంచి 200 వరకూ ఉంది. రాయితీ పోను కిలో కందిపప్పు రూ.67కే లభిస్తున్నందున రేషన్ షాపుల ద్వారా పప్పు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నా కూటమి సర్కారు సైతం పట్టించుకోవడం లేదు. కందిపప్పు ధర భారీగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు కొనలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దానికి తోడు పేదలపై భారాలు రోజురోజుకి ఎక్కువ అవుతున్నాయి. దీంతో కందిపప్పు కొనుగోలు చేయలేని దుస్థితి ఏర్పడింది. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తున్నామనే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా రైతు బజార్ల ద్వారా ప్రభుత్వం కందిపప్పు పంపిణీ చేపట్టింది. అది నాణ్యత తక్కువగా ఉండడంతో వినియోగదారులు కొనుగోలు చేసేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదు. బహిరంగ మార్కెట్లో ఉన్న ధరపై రూ.10 నుంచి రూ.20 వరకు కిలోపై ధర తగ్గిస్తున్నా, ఇది రెండో రకం కందిపప్పు కావడంతో తీసుకునేందుకు ఎవరూ ఇష్టపడడం లేదు.



ధవళేశ్వరం ఇరిగేషన్ కార్యాలయంలో చేరిన నీరు

# వాన... వరద...

## అల్పపీడనంతో విస్తారంగా వర్షాలు

## గోదావరికి పోటెత్తుతున్న వరద

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్


ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాను వానలు ముంచెత్తుతున్నాయి. మరో పక్క గోదావరికి వరద పోటెత్తుతోంది. దీంతో లంక గ్రామాల్లో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. భారీ వర్షాలకు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పంపీడనం ప్రభావంతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. డాక్టర బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, రావులపాలెం, రామచంద్ర పురం, కె.గంగవరం, కపిలేశ్వరపురం, ఆలమూరు మండలాల్లో భారీ వర్షం కురిసింది. కపిలేశ్వరపురం మండలంలో కురిసిన వర్షానికి పల్లపు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. కాకినాడ జిల్లా సామర్లకోటలో కురిసిన వర్షాలకు 580 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింది. సామర్లకోట పట్టణం 10వ వార్డులో తాటాకింటి గోడ కుప్పకూలింది ఇంట్లో ఉంటున్న వృద్ధ దంపతులు ప్రాణాలతో బయటపడ్డారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా బుధవారం తెల్లవారు జాము నుంచి వర్షం పడుతూనే ఉంది. తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ధవళేశ్వరంలో ఇరిగేషన్ కార్యాలయాల్లోకి వర్షపునీరు ప్రవేశించింది. పలు కార్యాలయాల ఆవరణలు వర్షపు నీటితో నిండిపోయాయి. ఇటీవల వాస్తు పేరుతో ఈ కార్యాలయాలను ద్వారాలను మార్చివేయడంతో ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు.

### గోదావరికి పెరుగుతున్న వరద

ఎగువున కురుస్తున్న వర్షాలతో గోదావరికి వరద పోటెత్తుతోంది. క్రమంగా ప్రవాహం పెరుగుతోంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద 44.30 అడుగులనీటి మట్టం నమోదైంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 9.80 అడుగులకు నీటి ప్రవాహం చేరింది. దీంతో బ్యారేజీకి చెందిన 175 గేట్లను పైకి లేపి 7,31,027 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద ప్రస్తుతం మొదటి ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది.

## కార్టూ'నిజం'




# పునరావాస కేంద్రాలకు వరద బాధితులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

గోదావరి ఎగువ ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ధవళేశ్వరం బ్యారేజీకి పెద్ద ఎత్తున వరద నీరు చేరడంతో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా మూడు లంక గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.



బ్రిడ్జిలంక వాసులను పునరావాస కేంద్రానికి తరలిస్తున్న సిబ్బంది

భద్రాచలం నీటిమట్టం 44.40 అడుగులు చేరడంతో దిగువ ప్రాంతానికి నీటిని విడుదల చేస్తున్నారన్నారు. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లోని లంక గ్రామాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజీ నుంచి 7,14,614 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారని తెలిపారు. వరద పెరుగుతుండటంతో మరబోట్లు ఏర్పాటు చేసి గోదావరి నది లంక గ్రామాల్లో బ్రిడ్జి లంక నుంచి 108 మందిని, కేతా వారి లంక, వెదురులంక నుంచి 120 మందిని రాజమహేంద్రవరంలోలో ఏర్పాటు చేసిన రెండు పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. బ్రిడ్జిలంక కు చెందిన 108 మందిని ఆల్కట్ గార్డెన్ లోని మున్సిపల్ కళ్యాణ మండపం, కేదారి వారిలంక, వెదురులంకలకు చెందిన 120 మందిని చందా సంత్రంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. వారికి భోజన సదుపాయంతో పాటు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను రాజమహేంద్రవరం ఆర్‌డిఒ కెఎల్.శివ జ్యోతి, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం.మార్టిన్ లూథర్ కింగ్, ఫిషరీస్ అధికారి కెవి.కృష్ణారావు, నగర పాలక సంస్థ అధికారులు పర్యవేక్షించారు.



## నేడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జిల్లా కేంద్రమైన అమలాపురం కలెక్టర్ కార్యాలయం గోదావరి భవన్‌లో గురువారం ఉదయం పది గంటలకు గురువారం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలని డిఇఒ ఎం.కమలకుమారి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 42 మంది ఉదయం వచ్చి నిర్వాహక కమిటి వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.



ఉప్పలగుప్తం ఎంఇఒ కిరణ్‌బాబుకు సత్కారం

## విద్యాభివృద్ధికి ఎంఇఒ కిరణ్ బాబు కృషి అభినందనీయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎంఇఒగా కె.కిరణ్ బాబు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందిం చారు. కిరణ్ బాబు బాధ్యతలు చేపట్టి మూడేళ్లయిన సందర్భంగా బుధవారం ఎంఆర్‌సి భవనంలో కిరణ్ బాబును సత్కరించారు. కిరణ్ బాబుకు యుటిఎఫ్, ఎస్‌టియు, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం కార్యాలయ సిబ్బంది దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎ.సురేష్ కుమార్, ఎ.చంద్ర సూర్యం, జి.సుబ్రహ్మణ్యం, ఎస్‌టియు నాయకులు ప్రయి వేటు పాఠశాలల ప్రిన్సిపల్‌లు డి.రాంబాబు, ఎ.ఆది శంకర్, ఎం.శ్రీనివాసరావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-అంబాజీపేట



డాక్టర్ ఎ.ఇంద్రావతి

వర్షాలు, మరోపక్క వరదలు వస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముక్కామల పిహెచ్‌సి వైద్యాధికారిణి ఎ.ఇంద్రావతి అన్నారు. తాగునీరు కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తీసుకోకుండా వేడి ఆహార పదార్థాలు భుజించాలన్నారు. జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలని భోజనానికి ముందు చేతులు పరిశుభ్రత పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవడమే కాకుండా మురుగునీరు మళ్లించే చర్యలు చేపట్టి పరిశుభ్రతపై దృష్టి సారిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చన్నారు. ప్రజలుకు ఎలాంటి ఆరోగ్య సమస్యలున్నా దగ్గరలో ఉన్న పిహెచ్‌సికి వచ్చి సమాచారం ఇచ్చి ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు దాత బుధవారం విరాళం అందజేశార. హైదరాబాద్ వాసులు యల్లమిల్లి రవి శంకర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు వంశీ మోహన్, కిరణ్మయి మరియు వరలక్ష్మి కుటుంబ సభ్యులు ప్రతీ ఏటా సం శ్రావణమాస అమావాస్య రోజున అన్నదానమురిపించు నిమిత్తం రూ.10,116 విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ వి. సత్యనారాయణ తెలిపారు దాత దంపతులకు ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదంలు అందజేశారన్నారు.

# ఫిష్ ల్యాండింగ్‌లో సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

ఓడరేవు ఫిష్ లాండింగ్ కేంద్రంలో పూర్తి సౌకర్యాలు కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ గోదావరి వరదలు , భారీ వర్షాలను ఎదుర్కునే సన్నద్ధత ను పరిశీలించడానికి అల్లవరం మండలంలో పర్యటించారు. మొదటగా ఆయన ఓడలరేవు ఫిష్ లాండింగ్ కేంద్రాన్ని సందర్శించి మత్స్యకారులకు అవసరమయ్యే వేలం పాట గది, వలలు అల్లుకునే గదులను ఎప్పుడు నిర్మిస్తారనే అనే అంశంపై ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ అయిన హెడ్ వర్క్స్ అధికారులను ఆరా తీశారు. ఫిష్ లాండింగ్ కేంద్రంలో జెట్టి నిర్మాణం పూర్తయిందని మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ వరదల సమయంలో ముంపు సమస్యకు కారణం అవుతున్న గోడితిప్ప శివారు గోపాయలంక లో కుమ్మరి కాలువ డ్రెయిన్‌ను, పైనున్న అవుట్ ఫాల్ స్లుయిజ్ ను పరిశీలించారు. అవుట్ ఫాల్ స్లుయిజ్ లో ఉన్న 8 షట్టర్లకు మరమ్మతులు చేయాల్సి ఉందని ఒక షట్టర్ పూర్తిగా దెబ్బతిందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. పాడైన షట్టర్ల స్థానంలో కొత్త షటర్లు ఏర్పాటు చేసి రైతులకు సమీప గ్రామాలకు ముంపు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అల్లవరం తహశీల్దార్ యస్‌వియస్.నరసింహారావు, అల్లవరం ఎంపిడిఒ కృష్ణమోహన్, ఓడల రేవు సర్పంచి మల్లాడి మంగాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-యంత్రాంగం

విజయవాడ వరద బాధితుల కోసం జిల్లాలో ప్రయివేటు కళాశాలలు, వివిధ పార్టీల నాయకులు, పలువురు సాయ అందజేశారు.

**అమలాపురం:** పట్టణం శ్రీరామపురం లో నివసిస్తున్న మట్టపర్తి శ్రీరాములు దస్తావేజు లేఖరి. ఆయన కుమార్తె లక్ష్మీ కార్తీక సౌందర్య కోరిక మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.20 వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి బుధవారం అమలాపురం కలెక్టరేట్లో కలెక్టర్‌ను కలిసి అందించారు. బాధితులకు తన వంతు సహాయం అందించిన లక్ష్మీ కార్తీక సౌందర్యను కలెక్టర్ అభినందించారు.

**రామచంద్రపురం :** వరద విపత్తులో చిక్కుకున్న విజయవాడలోని ప్రజలకు సేవలు అందించే లక్ష్యంతో పట్టణానికి చెందిన మోడరన్ కాలేజీ వాలంటీర్లను విజయవాడ పంపించి సహాయ సహకారాలు అందజేశామని లయన్ జివి.రావు తెలిపారు. వారంతా వరద ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలకు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని మోడరన్ విద్యాసంస్థల అధినేత రావు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు



వరద బాధితుల కోసం రూ.20వేల సాయం కలెక్టర్‌కు అందజేస్తున్న చిన్నారి

రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అక్కల రిశ్వంత్ రాయ్ ఆధ్వర్యంలో తమ టీమ్‌ని సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పంపినట్లు తెలిపారు.

**ఉప్పలగుప్తం :** తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విజయవాడ వరద బాధితులకు అండగా బుధవారం మండలానికి చెందిన జనసైనికుడు కడియం సందీప్ రూ.3వేల వాటర్ బాటిళ్ల ను పంపించారు.వాటర్ బాటిళ్లు నింపిన వాహనాన్ని జనసైనికులతో సందీప్ విజయవాడ పంపించారు కార్యక్రమంలో జనసైనికులు లింగోలు, గుండుమోగుల శ్రీనివాసు, నల్లా బ్రహ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరం పై దాడి

ప్రజాశక్తి-జగ్గంపేట

మల్లిశాలలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై జగ్గంపేట పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేకాడుతున్నట్లు తనకు వచ్చిన సమాచారం తన సిబ్బందితో దాడులు నిర్వహించగా దాడిలో జూదం ఆడుతున్న ఐదుగురుని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.7050 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు . వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకి హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట గ్రామంలో ఒక వివాహిత ఉరి వేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. గ్రామానికి చెరందిన ముద్దాడ జ్యోతికి బలభద్రపురం గ్రామానికి చెందిన ముద్దాడ దుర్గాప్రసాద్‌తో 9 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే జ్యోతి తన భర్త దుర్గ ప్రసాద్‌తో గొడవ పడగా, మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని చనిపోయిందని, ఇది చూసిన భర్త ఆమెను మంచం మీద పడుకోబెట్టి జ్యోతి బంధువులకు తెలియజేయగా వాళ్ళు వచ్చి చూసేసరికి మంచం మీద పడుకుని చనిపోయిందని తమకు తెలిపారని తెలిపారు. దీనిపై అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


### బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింట్ శ్రీమతి పేర్ల లక్ష్మీ భర్త పేర్ల సత్తియ్య గార్కి ఉచ్చిలి గ్రామంలో గల డాక్యుమెంటు నెం. **1035/2020** శెటిల్‌మెంట్ దస్తావేఉ పొందియున్నారు. సదరు ఆస్తిని వెరిటాస్ ఫైనాన్స్ ప్రవేటు లిమిటెడ్ రావులపాలెం బ్రాంచ్ నందు ఋణం తీసుకొనుచున్నారు. సదరు ఆస్తికి సంబందించి లింక్ డాక్యుమెంటు జరిజినల్ రిజిష్టర్ దాస్తావేజు నెం.**264/2011** ఈ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం ఉచ్చిలి ఇంటిదగ్గర నుండి రావులపాలెం వచ్చేదారిలో పడిపోవడం జరిగింది. వెరిటాస్ ఫైనాన్స్ ప్రవేటు లిమిటెడ్ రావువులపాలెం బ్రాంచ్ నుండి నాక్లయింట్ ఋణాన్ని వినియోగించుకుంటున్నారు. ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు పోయిన దృష్ట్యా ప్రత్యామ్నాయాంగా శెటిల్‌మెంట్ దస్తావేజు **1035/2020** ఒరిజినల్ డాక్యుమెంట్ సదరు బ్రాంచ్‌కు అవసరమైన అన్ని డాక్యుమెంట్సుతో పాటు డిపాజిట్ చేస్తున్నారు. కావునా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్స్ డాక్యుమెంట్స్ కానుకొన్న లేదా పైన తెలిపిన నాక్లయింట్ చిరునామాకు వాపసు చేయగలరు. ఇంకనూ తెలియజేయునది ఏమనా ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు ఎవరైనా వాటిని వినియోగించిన ఎడల చట్ట విరుద్ధముగ మరియు వారిపై అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును. కావునా ఈ ప్రకటన జారీ చేయడమైనది.

**ఎస్.తాతారెడ్డి**
అడ్వకేట్/నోటరీ
రామచంద్రాపురం
9866960337

రామచంద్రాపురం
04-09-2024

### మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు

**E.P.No.24 of 2018 in O.S.No.94of2011**

Between:
పరకాల శ్రీరామ్ ... D.Hr
And
1. పాము సుహాసిని
2. పాము చైతన్య దీపిక ... J.D.Hr

(2nd)J.D.r మైనర్ కావున 1st J.D.r తల్లి గార్డియన్)

To
1. పాము సుహాసిని W/o లేట్ దివాకర్, వయస్సు 32 సం.లు, చర్చి స్ట్రీట్, తాడేపల్లిగూడెం,ప.గో.జిల్లా.
2. పాము చైతన్య దీపిక D/o లేట్ దివాకర్, వయస్సు 3 సంలు. do-do.

పై నంబరు పిటిషన్ ది.06-09-2024 తేదీన పై కోర్టున వాయిదా అయి వున్నది. పిటిషన్ నందు మీకు ఏదైనా అక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున ది. 06-09-2024 తేదీన ఉదయం 10-30 గంటలనుండి మీరు స్వయంగా కాని మీ న్యాయవారితో గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను తెలుపవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

**M.K.మొహియుద్దీన్**
అడ్వకేట్, పెద్దాపురం.

### మహారాజశ్రీ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు : కాకినాడ

**O.S. No. 42/2023** మరియు **I.A.No.493/2023**

Between
**M/s చోడే అప్పారావు ఇంజనీరింగ్ వర్క్స్ వారి తరుపున మేనేజింగ్ పార్టనర్స్**
**ప్లెయిన్‌టిఫ్స్** మరియు **పిటీషనర్స్**
మరియు
**శ్రీమతి సర్వసిద్ధి విజయలక్ష్మి వగైరా**
**డిఫెన్‌డెంట్లు / రెస్పాండెంట్స్**

**D1/R1 శ్రీమతి సర్వసిద్ధి విజయలక్ష్మి,**
W/o. డా॥ యస్.పార్థసారథి,
డో.నెం. 57-3-50, జగన్నాయక్‌పుర్, కాకినాడ

పై నెంబరు దావాలోను మీరు 1వ ప్రతివాది మరియు I.A.No.493/2023 టెంపరరీ ఇంజక్షన్ పిటీషన్‌లోనూ మీరు 1వ రెస్పాండెంట్ అయివున్నారు. మీకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపిననూ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా మరియు పై ఇంజక్షన్ పిటీషన్ **ది.27-09-2024** సం॥ తేదిన వాయిదా అయ్యి వున్నవి. కావున పైతేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం 10.30 ని॥లకు** హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల పై దావా మరియు ఇంజక్షన్ పిటీషన్ తమ పరోక్షమున తీర్మానము చేయుబడునని ఇందుమూలముగా తెలియపరచటమైనది.

"by Court Order"

**కాకర వెంకటేశ్వరరావు,** అడ్వకేట్,
డోర్‌నెం. 12-1-40, జవహర్ వీధి, కాకినాడ
ఫోన్: 0884-2367503, 98483 14081

కాకినాడ
3-9-2024

### BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL CUM II ADDITIONAL DISTRICT COURT AT VIJAYAWADA

**M.V.O.P.NO.514/2018**

Between:
Naradasu Srivani and others ... Petitioners
And
Gousulla Md. and others .... Respondents

**To**
**R-3:** P.Satya Kumar S/o. Bullaiah, Hindu, aged about 55 years, Driver of Bus bearing No.AP 24 U 6499, resident of D.No.3-8-31, Danavaipeta, Rajahmundry, East Godavari District.

Please take notice that the above named petitioners got filed the above 0.P., for compensation against you and others and the same stands posted to 25-10-2024 for your appearance.

Therefore, you are hereby directed by this notice to attend before this Court on the said date at 10.30 a.m., either in person or through your advocate to answer the claim. Else, the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

**Sd/-GOLI NARASIMHA RAO**
**GOLI RAMA DEVI**
**ADVOCATES**
**Door No.32-13/1-3, ANJAIAH STREET**
**NEAR SIVALAYAM,**
**MOGHALRAJPURAM**
**VIJAYAWADA - 10**

### IN THE COURT OF THE VIII th ADDL.DISTRICT AND SESSIONS JUDGE RAJAHMHENDRAVARAM

**M.V.O.P.No. 200/2023**
**I.A.480/2024**

*Between:*
Bhupathi Bhanu Prakash
**...Petitioner**
And
Seelaboyina Akhil And others
**...Respondents**

**R.1**
Seelaboyina Akhil S/o.Vijaya Kumar, Hindu, Aged 25 years, Driver-Cum Owner of the Volkswagen Car bearing **No.KA02MQ1357,**R/o. D.No.**23-17-10,** LalithaNagar, Rajahmahendravaram

పైన చూపబడిన **R.1** కోర్టు ద్వారా ఎన్నిమార్లు నోటీసులు పంపినను తీసుకొనక తప్పించుకొనుచున్నందున పై కోర్టు ఆర్డరు ప్రకారము **R.1** కోర్టు వారి ఎదుట ది.**12-09-2024** వ తారీఖు ఉదయం **10.30** గం॥లకు ప్రత్యక్షముగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలుపనిచో సదరు గ్రంధము వారికి పరోక్షముగా తీర్మానించబడును.

**కె.వరలక్ష్మి**
అడ్వకేట్, రాజమండ్రి

### IN THE COURT OF THE IV ADDL., JUNIOR CIVIL JUDGE: KAKINADA.

**O.S: 428 OF 2024.**

Between
**Chelikani Sai Venkata Suryanarayana Murthy ...Plaintiff**
AND
**Kukkala Rambabu. Defendant.**

To
**Kukkala Rambabu,**
S/o Satyanarayana, aged 42 years, Resident of D.No:2-23, Gudigalla village, Balantharam post, Pamarru Mandal, Dr.B.R.Ambedkar Kona seema District.

In the above matter the plaintiff filed the suit against you. The Hon'ble court pleased to order notice to you for appearance either personally or through Advocate on 30-9-2024 at 10.30a.m. Otherwise the matter will be disposed off in your absence.

**Gurram Srimannarayana Swamy,** B.com, B.L
**Gurram Atchyutha Satya Saljyothi,** B.L
ADVOCATES, KAKINADA.
Mobile:9866191397

Kakinada
03-09-2024

### మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

**S.O.P.No. 7/2024**

*Between:*
Kaparapu Naresh **...Petitioner**
And
**1.** State Bank of India , Tilak Road Branch, represented by its Branch Manager, Rajahmahendravaram.
**2.** Union Bank of India, Morumpudi Branch, Represented by its Branch Manager, (Formerly as Andhra Bank) **...Respondents**

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పై నెంబరు గ్రంధములో చనిపోయిన కపరాపు బాస్కర్‌రావు గారు SBI Account లో Tilak Road మరియు Andhra Bank(Union Bank of India) లో కూడా ఫిక్సిడ్ డిపాజిట్ మరియు Saving Account లలో సంబంధించి రావలసిన ప్రతిఫలములు పిటీషనర్‌కి దాఖలు పడినవి. సదరు బ్యాంకులలో వారి అభ్యంతరము మేరకు ఈ పిటీషర్ వారసుడు అని సక్సేషన్ సర్టిఫికెట్ మంజూరు చేయు నిమిత్తం సక్సేషన్ OP 7/24 దాఖలు చేసియున్నారు. పై నెంబరు SOP ది **09-09-2024**న వాయిదా కోర్టువారు వేసియున్నారు. యిందు విషయమై ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు వారి ఎదుట ది.**09-09-2024**వ తేదీన ఉదయం గం॥ **10.30**ని॥లకు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను అని ఇందుమూలముగా యావన్మందికి తెలియపర్చడమైనది.

రాజమండ్రి. **పి.శ్రీనివాస్**
ది.05-09-2024. అడ్వకేటు, రాజమండ్రి

## జాబ్ మేళాలో 16 మంది ఎంపిక

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోనిలో వికాస సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విఎస్ఎమ్ కాలేజీలో నిర్వహించిన జాబ్ మేళాలో 16 మంది ఎంపిక అయ్యారు. వారికి మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వర్షాలు మరియు గోదావరికి వరద పెరుగుతున్న కారణంగా అధికారులంతా అప్రమత్తంగా ఉంటూ గ్రామాల్లోని అందుబాటులో ఉండాలని ఎంపిడిఒ నాతి బుజ్జి ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయములో అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు.

## వర్షాలపై అధికారులతో సమీక్ష

**ఉప్పలగుప్తం:** ముంపు వర్షాలు నేపథ్యంలో మండలంలోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి ఎ. మధుసూదనరావు కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక అధికారి మధుసూదన రావు అధికారులతో వర్షాలపై సమీక్షించారు భారీ వర్షాలు కురవచ్చన్న వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

## కోటిపల్లి రేవు పరిశీలన

ప్రజాశక్తి-రామచంద్రపురం

భద్రాచలం వద్ద గోదావరికి వరద నీటి ప్రవాహం పెరగడంతో కోటిపల్లి వద్ద నీటి ఉధృతి పెరిగింది. దీంతో వరద ప్రాంతాలను కోటిపల్లి రేవును మండల తహశీల్దార్ సూర్యారావు, ఎంపిడిఒ ఎన్.శ్రీనివాసు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు కోటిపల్లి రేవుతోపాటు గోదావరి ఏటిగట్టు బలహీన ప్రాంతాలను పరిశీలించారు.

## వరద సహాయక చర్యల్లో పాల్గొన్న ఎంఎల్ఎ దాట్ల

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వర్షాలకు వరదలతో అల్లాడుతున్న బాధితుల సహాయక చర్యల్లో ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పాల్గొని సేవలందించారు. ఇటీవల కురిసిన వర్షాలతో వరద ఉధృతితో అల్లాడుతున్న బాధితులకు ప్రభుత్వం సహాయక చర్యలు వేగవంతం చేసింది. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో బుధవారం ముమ్మిడివరం ఎంఎల్ఎ సుబ్బరాజు పాల్గొని విజయ వాడలోని 60 మరియు 61ఎ డివిజన్ పరిధిలోని సహాయక చర్యల్లో భాగంగా పాల్గొని బాధిత కుటుంబాలకు పాలు.బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## గిరిజన సంక్షేమంపై దృష్టి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

గిరిజన సమూహాల జీవితాలను మెరుగుపరచడానికి 11 కీలకమైన మౌలిక సదుపాయాలపై పిఎంజన్‌మన్ దృష్టి పెట్టిందని అమలాపురం ఎంపిడిఒ జి.మల్లికార్జునరావు పేర్కొన్నారు. బుధవారం కామనగరువు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నక్కా అరుణ కుమారి, చంద్రశేఖర్ అధ్యక్షతన గిరిజన సంక్షేమం కొరకు పిఎం జన్మన్ గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరావు, అగ్రికల్చర్ ఎఒ, హౌసింగ్ ఎఒ, ఆశా వర్కర్లు, డ్వాక్రా ఏమినేటర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముంచెత్తిన వాన



పొడగట్లపల్లిలో నీట మునిగిన పసుపు తోట


రావులపాలెం బస్టాండ్‌లో చేరిన వర్షం నీరు

ప్రజాశక్తి-యంత్రాంగం

అల్పపీడనం కారణంగా జిల్లాలో భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. పంటలు, కూరగాయల తోటలు నీటమునిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు నీట మునిగాయి. **రావులపాలెం:** భారీ వర్షాలతో వాణిజ్య పంటలు, గ్రామాలు నీటమునిగాయి. రావులపాలెం బస్టాండ్ నీట మునిగి చెరువులను తలపించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలు, ఉన్నతపాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల ప్రాంగణాలు నీటితో నిండాయి. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్లు నీట మునిగాయి. రైతు బజారు రోడ్డు చెరువు ను తలపించేలా తయారయ్యి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూరగాయల పంటలు, వాణిజ్య పంటలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. **రామచంద్రపురం :** భారీ వర్షాలకు రామచంద్రపురం మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో ఒకటి పెంకుటిల్లు కూలిపోయింది. మంగళవారం రాత్రి ఇంట్లో వృద్ధురాలు కొండేటి గన్నమ్మ నిద్రిస్తూ ఉండగా పెంకుటిల్లు కూలిపోయింది. అయితే ఆమెకు ప్రాణహాన్నితప్పింది. పరిసర ప్రాంతాల వారు గమనించి గన్నమ్మ ను సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీనిపై గ్రామం విఆర్ఒ రామచంద్రపురం తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గన్నమ్మను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. **ఆత్రేయపురం:** భారీ వర్షాలకు మండలంలోని గ్రామాలలో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. గ్రామాల్లో జనజీవనం స్తంభించింది. ఉద్యానవన పంటలు నీట మునిగాయి. మండలంలోని వెలిచేరు ఎస్‌సి కాలనీ, వద్దు పర్రు శివారు, మర్లపాలెం కొత్త కాలనీ, వాడపల్లి గ్రామం పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. వాడపల్లికి డ్రయిన్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వర్షపు నీరు బయటకి వెళ్లడానికి అవుట్ ఫ్లో లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికి గ్రామం అంతా జలమయం అవుతోంది. **కపిలేశ్వరపురం:** భారీ వర్షానికి ఇళ్లల్లోకి, పాఠశాలల ఆవరణలు, రహదారుల పైకి వర్షం నీరు ప్రవహించడంతో జలమయంగా మారింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి.జనజీవనం స్తంభించింది .వర్షానికి ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు. . **ముమ్మిడివరం:** భారీ వర్షాలకు ముమ్మిడివరంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండలంలోను, నగర పంచా యతీ పరిధిలోను కురుస్తున్న వర్షాలకు కొండాలమ్మ చింత, జిఎంసి బాలయోగి కాలనీ, మార్కెట్ ఏరియాలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి.అలాగే ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయం, పోలీస్ స్టేషన్ లలోకి వర్షపు నీరు వచ్చి చేరింది.


తాళ్ల పాలెం గ్రామంలో కూలిన వృద్ధురాలి పెంకుటిల్లు


ముమ్మిడివరం ప్రభుత్వ కార్యాలయం వద్ద వర్షం నీరు

## అధికారులు సన్నద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి-అమలాపురం

రానున్న రెండు మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వరదలు, వర్షాలను ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మండల ప్రత్యేక అధికారులు, డివిజనల్ అధికారులు మండలాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి క్షేత్రస్థాయిలో వరదలు, వర్షాలు ఎదుర్కోవడంలో తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఆత్రేయపురం రావులపాలెం సఖినేటిపల్లి మల్కిపురం మండలాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## లంక గ్రామాల్లో పర్యటించిన జెసి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

భారీ వర్షాలు, గోదావరి వరద నేపథ్యంలో మండలంలోని పలు లంక గ్రామాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి బుధవారం పర్యటించి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత గురజాపు లంకలో గౌతమీ గోదావరి ఏటిగట్టును పరిశీలించారు. గురజాపులంకలో ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న పంట పొలాలను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, తహశీల్దార్ ఎంఎస్.లక్ష్మి రెవెన్యూ సిబ్బంది, మత్స్యశాఖ అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. **అమలాపురం:** అయినవిల్లి మండలం కొండకుదురు లంక, పొట్టి లంకలో బుధవారం జెసి టి.నిషాంతి పర్యటించి భారీ వర్షాలు, వరద సన్నద్ధతను పరిశీలించారు.

## ఏటిగట్లను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-యంత్రాంగం

భారీ వర్షాలు, గోదావరిలో నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో పలు మండలాల్లోని ఏటిగట్లను అధికారులు బుధవారం పరిశీలించారు.

**మామిడికుదురు:** గోదావరివరద పెరుగు తుండటం మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యములో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అమలాపురం ఆర్‌డిఒ కేశవర్ధన రెడ్డి బుధవారం మామిడికుదురు మండలంలో పర్యటించారు. భారీ వర్షాలు వాతావరణ శాఖ హెచ్చరికలు, పెరుగుతున్న గోదావరి వరద ల ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగముగా ఆదుర్రు, గోగన్నమఠంలలో కరకట్టల కు అనుసంధానంగా ఉన్న అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల ను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. వరద పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు ఏటిగట్టు బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో నిత్యము అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆయన వెంట హెడ్ వర్క్స్ జెఇ టివిఎల్.నారాయణమూర్తి, డ్రెయిన్ జెఇ ఆనంద్, తహశీల్దార్ బి.మత్యుంజయరావు, ఆర్ఐ ఆలీ తదితరులు ఉన్నారు .**కాట్రేనికోన:** కుండలేశ్వరం, పల్లంకుర్రు రేవు, బూలా వారి మొండి, కందికుప్ప లోని పొన్నాడ వారి గట్టు ప్రాంతాలను కాట్రేనికోన మండల ప్రత్యేక అధికారి, ఐసిడిఎస్ పీడీ ఝాన్సీ రాణి బుధవారం సందర్శించారు. కుండలేశ్వరం లో కుంగిన ఏటు గట్టు ప్రాంతాన్ని పరిశీలించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తం గా ఉండాలన్నారు. కార్యక్రమం లో తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో వెంకటాచలం,ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాస్, పి ఎస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

రాగంపేట జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. అనకాపల్లి జిల్లా కోటఉరట్ల మండలం కె కొత్తూరు గ్రామానికి చెందిన కరణం సిద్ధు(22) వ్యక్తిగత పనుల నిమిత్తం రాజమ హేంద్రవరం వచ్చి తిరిగి వెళ్తుండగా రాగంపేట పెట్రోల్ బంకు సమీపంలో ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనంతో వెళ్లి ఢీకొట్టాడు. ప్రమాదంలో అక్కడికక్కడే అతను మృతి చెందాడు. దీనిపై ఎస్ఐ శివనాగు కేసు నమోదు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలం ధర్మవరం జాతీయ రహదారిపై రెండు బైకులు ఎదురుగా వచ్చి ఢీకొట్టుకున్నాయి. ప్రమాదంలో పొన్నాడ హరిగంగాధర్, సిద్ధాంతం ముసలా రావు తీవ్రగాయాలపాలయ్యారు. అదే సమయానికి ఆ మార్గం లో వెళ్తున్న కలెక్టర్ షాన్‌మోహన్ తన ప్రోటోకాల్ వాహనంలో క్షతగాత్రులను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కోడిపందేలపై దాడి ..10 మంది అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

నరేంద్రపట్నం, మామిడాడ గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో మంగళవారం రాత్రి నిర్వహిస్తున్న కోడి పందేలపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో పదిమందిని అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.78 వేల నగదు, రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచినట్లు తెలిపారు.

## అదనపు కట్నం వేధింపులపై కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అత్త, ఆడపడుచు పై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ర్యాలి గ్రామానికి చెందిన తాటికొండ శేష సత్య ధనలక్ష్మి జ్యోతి కి, అముజూరుకు చెందిన తాటికొండ సత్య వెంకట తాతారావు తో 2003లో వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్న, కానుకలు ఇచ్చారు. ఇప్పటివరకు ఆమెకు సంతానం కలగలేదు. భర్త సత్య వెంకట తాతారావు, అతని తల్లి సీతామహాలక్ష్మి, అతని చెల్లి పుష్ప కుమారి తరచు అదనపు కట్నం తేవాలంటూ జ్యోతినివేధిస్తున్నారు. వేధింపులు తట్టుకోలేక బాధితురాలు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. దీనిపై ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ కేసు నమోదుచేశారు.

## తూరంగిలో పిడిఎస్ రైస్ స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ

తూరంగి నుంచి ఆటోలో తరలిస్తున్న 3012 కేజీల పిడిఎస్ రైస్‌ను విజిలెన్స్, సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, ఆటోను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. యజమాని, ఆటో డ్రైవర్‌తోపాటు, పిడిఎస్ బియ్యం తో వ్యాపారం చేస్తున్న ఇద్దరిపైనా 6ఎ కేసు నమోదు చేశారు.


**ప్రకటన**

నా క్లయింటు అయిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, మండపేట పట్టణ కాపురస్థులు జరుగుమిల్లి (లేటు) సూర్యనారాయణ మూర్తి గారి భార్య **జరుగుమిల్లి లక్ష్మి కామేశ్వరిదేవి** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు భర్తగారైన జరుగుమిల్లి సూర్యనారాయణ మూర్తి గారు ది.16-09-1999 సం॥రం తేదీన దస్తావేజు నెం.**5965/1999** (SRO కాకినాడ) ప్రకారం శ్రీ వాడకట్టు వెంకటరమణ మూర్తి గారి ద్వారా ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు చేసినారు. అప్పటి నుండి వారి కుటుంబ సభ్యులు సదరు ఆస్తిని స్వాధీనం పొంది అనుభవిస్తూ యున్నారు. ఆ దస్తావేజు యందు మా క్లయింటు ఇంటిపేరు **'జరుగుమిల్లి'** బదులు **'జడుగుమిల్లి'** అను పొరపాడున పడినది. కావున ఈ షెడ్యూలు దాఖలా ఆస్తిపై మా క్లయింటుకు, వారి పిల్లలకు దఖలుపడి పూర్తి హక్కులు కలిగియున్నారు.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎటువంటి క్లయిములు, తగాదాలు ఏమైనా ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన వారం రోజులలోగా ఈ దిగువ అడ్రసుకు లిఖిత పూర్వకముగా తెలియజేయవలెను. తదుపరి వచ్చు క్లయిములు మా క్లయింటును బైండు చేయజాలవు.

**షెడ్యూలు:** పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ మండలం, కాకినాడ రిజిస్ట్రారులో చేరిన, కాకినాడ జిల్లాపరిషత్ ఏరియా, కొవ్వూరు పంచాయితీ బోర్డుకు చెందిన కాకినాడ మేడలైన్ గ్రామం తాలూకు జిరాయితీ పల్లం సర్వే నెం.63రు తాలూకు య.4.00ట్లు భూమిని కొవ్వూరు పంచాయితీ బోర్డువారిచే లే-అవుట్ కాబడిన ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం.137 తాలూకు స్థలములో పడమరవైపు 150 చ॥గ॥లు లేక 126 చ॥మీ॥లు ఖాళీస్థలమునకు హద్దులు, కొల్తలు:

**తూర్పు:** అ.60.0 అం.లు - మెర్ల సత్యనారాయణ గారి స్థలం, **పడమర:** అ.60.0 అం.లు - ప్లాటు నెం136రు స్థలం, **ఉత్తరం:** అ.22½ అం.లు - అ.33లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ.22½ అం.లు - ప్లాటు నెం.149రు స్థలం. సదరు హద్దుల మధ్యస్థమైన 150 చ॥గ॥లు లేక 126 చ॥మీ॥లు ఖాళీ స్థలము, మామూలు మార్గములు, నీటి వనరులు అందుల సర్వం సహా.

**G.V.L.నరసింహం,** అడ్వకేట్
కాకినాడ
ది.04-09-2024
**డో.నెం.51-10-40/1, పురంవారి వీధి, జగన్నాథపురం కాకినాడ, సెల్: 9848073538**

## సమగ్ర విచారణ చేపట్టాలి

**ప్రజాశక్తి - పిఠాపురం**

మున్సిపల్ కార్యాలయంలో అధికారులు పరస్పర దాడులు చేసుకున్న సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం శాఖ కార్యదర్శి కోనేటి.రాజు బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.కమిషనర్ కనకారావు, డిఇఇ భవాని శంకర్ మధ్య జరిగిన వివాదం, ఘర్షణ దురదృష్టకరమన్నారు. పూర్తి స్థాయి విచారణ లేకుండా ఒక్క రోజులోనే డిఇఇని సస్పెండ్ చేశారని, అయితే వారి మధ్య వివాదం పట్ల ప్రత్యేక కమిటీని వేసి సమగ్ర విచారణ చేపట్టిన తర్వాత చర్యలు తీసుకోకుండా ఒక ఉద్యోగినే సస్పెండ్ చేయడం పక్షపాత చర్యగా కనిపిస్తుందన్నారు. తొలుత డిఇఇపై కమిషనర్ దాడికి దిగినట్లు పలు చిత్రాలు, వీడియోలు బయటకు వచ్చాయని, అయితే డిఇఇని బాధ్యుడిగా చేయడం సరికాదన్నారు. పక్షపాత వైఖరితో కాకుండా సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు నిర్మాణానికి చర్యలు

**ప్రజాశక్తి - సామర్లకోట**

స్థానిక గణపతి నగరం లారీ స్టాండ్ ఎదురుగా శిధిలావస్థలతో ఉన్న రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప చెప్పారు. బుధవారం ఆయన సంబంధిత రహదారిని పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలతో చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్ మోహన్, బలుసు వాసు, పాలకుర్తి శ్రీనుబాబు, తాతపూడి వంశీ పాల్గొన్నారు.

## పేపర్ బాయ్స్‌కి సన్మానం

**ప్రజాశక్తి - కరప**

ప్రపంచ పేపర్ బాయ్స్ దినోత్సవం సందర్భంగా పేపర్ బాయ్స్‌ని ఘనంగాసత్కరించారు. బుధవారం స్థానిక లైబ్రరీలో రికార్డ్ అసిస్టెంట్ ఫణేందర్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గొడ్డటిపాలెంకు చెందిన వాసంశెట్టి రామకృష్ణ 35 సంవత్సరాలుగా పేపర్ బాయ్‌గా పని చేస్తున్నాడు. కరప గ్రామానికి చెందిన పి.శ్రీనివాసరావు గత 15 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. వీరిద్దరిని ఘనంగా సత్కరించి బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ . పోలిశెట్టి తాతీలు, ఎం.మురళీ, వీరభద్రరావు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాశక్తి - గండేపల్లి**

మండలంలోని మల్లేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద రాజమహేంద్రవరం గౌతమి నేత్రాలయం వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి శివశ్రీధర్, ప్రోగ్రామ్ మేనేజర్లు గోపి, గురుకుమార్ పాల్గొన్నారు.

## గర్భిణులు, వృద్ధులకు అన్నదానం

**ప్రజాశక్తి - పెద్దాపురం**

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ప్రతి బుధవారం వైద్య సేవల కోసం వచ్చే గర్భిణులు, వృద్ధులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మన పెద్దాపురం గ్రూపు నిర్వహిస్తున్న మాతృత్వం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి మర్రిపూడి గ్రామానికి చెందిన పితృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ సాయం అందించారని పెద్దిరెడ్డి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు నవీన్, నాని, జయశ్రీ, కొల్లి దుర్గాప్రసాద్, రత్నం, లక్ష్మి పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి

**ప్రజాశక్తి - సామర్లకోట**

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేలా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పని చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మలిరెడ్డి దుర్గాప్రసాద్, బొందల రామలక్ష్మి బుధవారం ఎంఎల్ఎను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించి శాలువాతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, రాజా సూరిబాబు రాజు, గుమ్మళ్ల రామకృష్ణ, చంద్రు బలరాం, తాతపూడి అరుణవంశీ పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో సహాయ నిధి వసూలు




విజయవాడ వరద బాధితుల సహాయ నిధిని సేకరిస్తున్న సిపిఎం నాయకులు

**ప్రజాశక్తి - కాకినాడ**

సిపిఎం ఆధ్వ ర్యంలో బుధవారం స్థానిక జిజిహెచ్ నాన్‌స్టాప్ కౌంటర్ వద్ద విజయవాడ వరద బాధి తుల సహాయ నిధిని వసూలు చేశారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు కె.సత్తిరాజు మాట్లా డుతూ విజయవాడ నగరంలో వరద ముంపు ప్రాంతాల పరిస్థితి చాలా దయ నీయంగా ఉంద న్నారు. ప్రభుత్వం, సంస్థలు ఎంతగా సహాయం చేసినా, ఇంకా సహాయం అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ మానవతా ధృక్పథంతో స్పందించి సహాయ నిధికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఎం జిల్లా నాయకు రాలు జి.బేబిరాణి, నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నాయకులు మలక వెంకట రమణ, సిహెచ్.వేణు, సూరి బాబు, చంద్రమళ్ళ పద్మ, రమణమ్మ, జ్యోతి, పద్మావతి, అమృత, కుమార స్వామి, ఎ.ఏడుకొండలు, రాజు పాల్గొన్నారు.



గాడిమొగ పిహెచ్‌సి వద్ద ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

## సమస్యల పరిష్కారం కోసం ఆశావర్కర్ల ధర్నా

**ప్రజాశక్తి - తాళ్లరేవు**

2024 ఫిబ్రవరి 9న ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధి వర్గంతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాల జిఓలు, సర్క్యులర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు గాడిమొగ పిహెచ్ సి వద్ద ధర్నా చేశారు. 60 సంవత్సరాలు నిండిన ఆశ వర్కర్ల రిటైర్మెంట్‌ను జిఓలు విడుదల అయ్యేంతవరకూ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై దారుణానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని, పని ప్రదేశాల్లో మహిళలకు సరైన రక్షణ కల్పించాలని, వేతనాలు పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగలక్ష్మి, పుష్పా వతి కళావతి, శ్రీదేవి, భవాని, శారదాదేవి పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**ప్రజాశక్తి - కాకినాడ**

వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కాకినాడ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ షాన్‌మోహన్ ఓ ప్రకటనలో బుధవారం తెలిపారు. వర్షాలు కారణంగా ఎదైనా సమస్య తలెత్తితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4253077 సమాచారం అందించాలన్నారు. అందుబాటులో 24 గంటలు సిబ్బంది ఉంటారన్నారు. ఈనెల 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకూ సిబ్బందికి విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వర్షాల వలన ఎటువంటి ఇబ్బంది ఏర్పడినా రోడ్లు తెగినా, చెట్లు కూలినా, ట్రాఫిక్ ఇబ్బంది కలిగినా టోల్ ఫ్రీ నెంబర్‌కిగాని కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి, తహశీల్దార్ కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## విజ్ఞానదాయకంగా ముగిసిన నిపుణుల చర్చలు

**ప్రజాశక్తి - గండేపల్లి**

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో 'విద్యా విధానంలో సాంకేతికత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన నిపుణుల చర్చ విజ్ఞాన దాయకంగా ముగిసిందని యూనివ ర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సెలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉత్తర అమెరికాలో క్రియేటివో కంపెనీ సిఇఒ ఆండీ పలనిసామి, అమెరి కాలో స్మార్ట్ ఐడి సంస్థ అధినేత మొహ మ్మద్ బెడోన్ ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొని ప్రస్తుత విద్యా విధానంలో సాంకేతికత ఏవిధంగా ఉపయోగపడు తుందో ఆచరణాత్మకంగా వివరిం చారు. ఈ



విద్యార్థులతో చర్చిస్తున్న అమెరికా ప్రతినిధులు

కార్యక్రమంలో ఇంజ నీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ విద్యార్థులు పాల్గొని వారి వారి సందేహాలను నివృత్తి చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్ స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా సంజయ్ ఎస్, అసోసియేట్ డీన్ స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ ఎంవి.రాజేష్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## జాతీయ మెంటర్‌గా సాయిరామకృష్ణ

**ప్రజాశక్తి - సామర్లకోట**



సాయిరామకృష్ణ

బచ్చు ఫౌం డేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఇ) గణిత బోధనకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఎన్‌సిటిఇ కన్వీనర్ అభిమన్యుయాదవ్ నుంచి ఉత్తర్వులు అందినట్లు బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయిలో స్కూల్ టీచర్లకు బోధనలో నూతన పద్ధతుల తోపాటు, గణిత అంశాలపై బోధించేందుకు మెంటార్‌గా ఎంపిక కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఎంపిక పట్ల ఆర్‌జెడి జి.నాగమణి, డిఇఒ పి.రమేష్, డివైఇఒ కె.వేంకటేశ్వరరావు, డిసిఇబి సెక్రటరీ ఎం.వెంకట్రావు, ఎంఇఒలు వై.శివరామ కృష్ణయ్య, పి.పుల్లయ్య అభినందనలు తెలిపారు.

## ఏలేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

**ప్రజాశక్తి - ఏలేశ్వరం**

ఏలేరు రిజర్వాయర్ నుంచి దిగువకు నీటిని విడుదల చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఏలేరు రిజర్వాయర్‌కు పెద్దఎత్తున వరద నీరు చేరుతోంది. రిజర్వాయర్ సామర్థ్యం 86.56 మీటర్లు కాగా, ప్రస్తుతం 82.42 మీటర్లకు చేరుకుంది. రోజు వారీగా రిజర్వాయర్‌లోకి 6000 క్యూసెక్కుల పైగా నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ షాన్‌మోహన్ రిజర్వాయర్‌ను సందర్శించి, పరిస్థితిని అంచనా వేశారు. మరింతగా నీటి ప్రవాహం ఉంటుందనే అంచనాతో బుధవారం రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. గొల్లప్రోలు, పిఠాపురం, ఉప్పాడ మండలాలకు చెందిన లోతట్టు ప్రాంతాలలోకి ఏలేరు నీరు చేరే అవకాశాలు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



రిజర్వాయర్ గేట్ నుంచి నీటి విడుదల



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న గీత

## బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీ పరామర్శ

**ప్రజాశక్తి - యు.కొత్తపల్లి**

ఇటీవల కాలంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను మాజీ ఎంపీ వంగా గీత పరామర్శించారు. వైసిపి నాయకుడు గొరిసే కాపురెడ్డి సోదరుడు గుండెపోటుతో మృతి చెందారు. అలాగే అలాగే వాకతిప్ప గ్రామానికి చెందిన పిట్టా సత్తిబాబు ఇటీవల గుండెపోటుతో మరణించారన్నా సమాచారం తెలుసుకున్న ఆమె బుధవారం ఆయా కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, జ్యోతుల చక్రబ్బాయి, రావు చిన్నారావు, సర్పంచ్ పాలని దొరబాబు, దాకే రాజ్ కుమార్, గోపు హరిబాబు పాల్గొన్నారు.

## పంట నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి



అధికారులతో సమీక్షిస్తున్న వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్

**ప్రజాశక్తి - పెద్దాపురం**

వర్షాలు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంట నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎడిఎ ఎన్.దైవకుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు పరీవాహక ప్రాంతంలో రైతులు ఎటువంటి నష్టాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు తగు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది పొలాలను పరిశీలిస్తూ రైతులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రతి రైతు తన పొలానికి సంబంధించి ఇకెవైసి చేయించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారులు సంజయ్‌కుమార్, అమృత, వ్యవసాయ విస్తరణాధికారి ఎన్‌వివి.ప్రసాద్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రజాశక్తి - పెదపూడి**

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని గొల్లలమామిడాడ లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీసూర్య, వ్యాయామ ఉపాధ్యాయుడు ద్వారంపూడి యువరాజారెడ్డి అన్నారు. జి.మామిడాడ గ్రామంలో మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను బుధవారం పంపిణీ చేశారు. ప్రజలు మట్టి గణపతి ప్రతిమల వినియోగంపై అవగాహన పెంచుకుని వాటినే ఉపయోగించాలన్నారు.

## జర్మనీలో ఉన్నత విద్యావకాశాలపై సదస్సు

**ప్రజాశక్తి - గండేపల్లి**

ఆదిత్య యూనివర్సిటీలో జర్మనీలో ఉన్నత విద్యావకాశాలపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆర్‌డబ్ల్యుటిహెచ్ ఆచెన్ యూనివర్సిటీ గ్రూప్ లీడర్ డాక్టర్ పి.సందీప్ పాటిల్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్‌రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి. సురేష్, డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ పిఎస్.రంజిత్ పాల్గొన్నారు.

## కూలిన గోడ...తప్పిన ముప్పు

**ప్రజాశక్తి - సామర్లకోట**

పట్టణంలోని 10వ వార్డు కరప చెరువు మున్సిపల్ పాఠశాల సమీపంలలో ఒక తాటాకిల్లు గోడ కూలిపోయింది. అయితే ఆ ఇంటిలో ఉంటున్న వృద్ధులకు ప్రమాదం తప్పింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో మంగళవారం రాత్రి వృద్ధులు నిద్రలో ఉండగా గోడ కూలిపోయింది. ఈ గృహంలో ఇద్దరు అన్నదమ్ములు కుటుంబాలు కాపురముంటున్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, భీమేశ్వర ట్రస్ట్ బోర్డ్ మాజీ అధ్యక్షులు కంటే జగదీష్‌మోహన్, నాయకులు కురుకూరి సోమేశ్వరరావు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నుంచి సాయం అందించేలా ఎంఎల్‌ఎ చినరాజప్ప దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

## సేవలందించేందుకు వెళ్లిన అధికారులు, సిబ్బంది

**ప్రజాశక్తి - పెద్దాపురం**

విజయవాడ పరిసర ప్రాంతాల్లో బాధితులకు సేవలు అందించేందుకు కమిషనర్ కెవి.పద్మావతి, డిఇఇ ఆదినారాయణరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజులతోపాటు, 5 పారిశుధ్య బృందాలు తరలివెళ్లాయని మున్సిపల్ మేనేజర్ జ్యోతిరాణి తెలిపారు. ఒక్కొక్క బృందంలో ఒక సానిటరీ మేస్త్రి, ఒక సానిటరీ అసిస్టెంట్, నలుగురు పారిశుధ్య కార్మికులు ఉన్నారని చెప్పారు.

## రైల్వేలైన్‌పై అభ్యంతరాలు తెలపాలి : కలెక్టర్

**ప్రజాశక్తి- అమలాపురంరూరల్**

కోటిపల్లి–నరసాపురం రైల్వే లైన్ ప్రస్తుత అలైన్మెంట్‌లో గ్రామాల వారీగా సర్వే చేసి ప్రజలు, ప్రభుత్వ శాఖల నుంచి ఉన్న అభ్యంతరాలను తెలపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం అమలాపురం మండలం భట్నవిల్లిలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి పర్యటించారు. ఆమె మాట్లాడుతూ కోటిపల్లి నరసాపురం ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ అమలాపురం, అమలాపురం రూరల్ మండలాలలో బట్నవిల్లి, కామనగరువు, రోళ్ళపాలెం, పేరూరు ఇమిడివరప్పాడు గ్రామాల గుండా వెళ్తుందన్నారు. ఆయా గ్రామాల్లో రైల్వే లైన్ అలైన్మెంట్ కి అడ్డుగా రోడ్లు, కాలువలు, విద్యుత్ లైన్లు, స్తంభాలు, ఒఎన్జిసి గెయిల్ పైపులైన్లు, ఆర్డబ్ల్యూఎస్ ట్యాంకులు, నివాస గహాలు తదితరాలు ఉన్నాయా లేదా అని సర్వే చేసి ప్రజలు, ప్రభుత్వ శాఖల నుంచి అభ్యంతరాలను సూచించిన ప్రొఫార్మాలో సెప్టెంబర్ 17 లోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అమలాపురం తహాశీల్దార్ జిడి.కిషోర్ బాబు, రెవిన్యూ, సర్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

**ప్రజాశక్తి - తాళ్లరేవు**

ప్రకృతి విపత్తులు ఎదుర్కొనేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. మండలంలోని కొత్తలంక గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఏడాదిలో పలుమార్లు వరదలు సంభవిస్తున్నాయని, ఆ సమయంలో సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు కలెక్టర్‌కు వివరించారు. గాడిమొగ పిహెచ్‌సి దూరంగా ఉండటంతో విపత్తుల సమయంలో వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తుల సమయంలో పిహెచ్‌సితో సంబంధం లేకుండా కొత్తలంకలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పారు. తాగునీటి సమస్యపై ప్రత్యామ్న ఏర్పాట్లు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆయన ఆదేశించారు. ఐ.పోలవరం మండలం మురమళ్ళ



కొత్తలంకలో ప్రజలు, అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

స్కీం ద్వారా కొత్తలంక కు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని ఎఇ మారుతీరావు తెలిపారు. గోదావరికి వరద ఉధృతి పెరగనున్నదని, అధికారు లంతా ప్రత్యామ్నాయ చర్యలపై సంసిద్ధంగా ఉండాలని ఆదేశిం చారు. ఈ పర్యటనలో వైద్య, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనర్థాలపై అవగాహనా సదస్సు

**ప్రజాశక్తి - పెద్దాపురం**

ప్రతి విద్యార్థి సైబర్ క్రైం, మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన పెంచుకోవాలని సిఐ టి.క్రాంతికుమార్ అన్నారు. బుధవారం స్థానిక మహారాణి కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయ్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. సైబర్ క్రైమ్ నేరాలు ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ క్రైంపై అవగాహన ద్వారా తమని తాము రక్షించుకోగలుగుతారన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. కొంతమంది ప్రలోభాలకు గురిచేసి మాదకద్రవ్యాల వలయంలోకి నెట్టుతారన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్‌ఐ వి.మౌనిక, ప్రిన్సిపల్ జ్యోతిర్మయ్, కరస్పాండెంట్ జాస్తి రమేష్ మాట్లాడారు.

## డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలి : సిపిఎం

**ప్రజాశక్తి - కాకినాడ**

వర్షాల వల్ల వలసపాకల సుందరయ్య కాలనీ, బాలాజీ నగర్ ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారని, తక్షణమే డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని సిపిఎం నాయకులు మేడిశెట్టి వెంకటరమణ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సుందరయ్య కాలనీ, బాలాజీ నగర్ రోడ్లు ముంపునకు గురయ్యాయన్నారు. దీంతో విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులుకు పడుతున్నారన్నారు. కోరమండల్ రోడ్‌లో నీరు ముందుకు వెళ్లకుండా పెట్రోల్ బంకును నిర్మించారని, దీనివల్ల కోరమండల్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి వరకూ డ్రెయినేజీ పూర్తిగా మూసుకుపోయిందన్నారు. కావున వలసపాకల రోడ్ నుంచి కోరమండల్ పరిశ్రమ వరకు డ్రెయినేజీలో పూడికను తీయించాలన్నారు.

# సొంత బిడ్డలుగా చూసుకోవాలి: డిఆర్‌ఒ



చిన్నారికి పౌష్టికాహారాన్ని తినిపిస్తున్న డిఆర్‌ఒ

**ప్రజాశక్తి - కాకినాడ**

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని డిఆర్‌ఒ డాక్టర్ డి.తిప్పేనాయక్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు అనేక సేవలు అందిస్తుందని, ఉద్యోగులు మనస్ఫూర్తిగా పనిచేసి వాటిని ప్రజలకు అందించాలన్నారు. ఐసిడిఎస్ పీడీ కె.ప్రవీణ మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకూ పౌష్టికాహార మాసోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. వివిధ శాఖల సమన్వయంతో గ్రామగ్రామాన, పట్టణాల్లో, వార్డుల్లో అలాగే ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోషకాహారం, విద్య, వృద్ధి పర్యవేక్షణ, పరిపూర్ణ కరమైన ఆహారం, రక్తహీనత నివారణ, విరేచనాల నివారణ, మెరుగైన పాలన కోసం సాంకేతికత, పర్యావరణ రక్షణ పరిశుభ్రత, పారిశుధ్యంపై అవగాహన కల్పించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ శ్రీరమణి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ మల్లికార్జునరావు, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున, డిఐఒ శ్రీనివాసునాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ స్వర్ణలలిత పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత

**ప్రజాశక్తి - జగ్గంపేట**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్, ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎ నెహ్రూను ఎంపీ తంగెళ్ళ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొలం పిలుస్తుంది రా గోడపత్రికను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో అడుగులు వేస్తుందన్నారు. అందుకనే వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో ఆధునీకత, వ్యవసాయ పంటలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఎస్ఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జాస్తి వసంత్, దాపర్తి సీతారామయ్య పాల్గొన్నారు.




పొలంబడి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎంఎల్‌ఎ

# జిజిహెచ్‌లో ఆర్‌ఒ ప్లాంట్ ప్రారంభం

**ప్రజాశక్తి - కాకినాడ**

కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కోస్టల్ ఆక్వా ప్రయివేట్ లిమిటెడ్ సౌజన్యంతో గంటకు మూడు వేల లీటర్ల సామర్థ్యం కలిగిన నాలుగు ఆర్‌ఒ ప్లాంట్లను కలెక్టర్ షాన్‌మోహన్ ప్రారంభించారు. అదేవిధంగా చెవి, ముక్కు, గొంతు ఓపిలలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఆడియో మీటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చేవారు మంచినీటికి ఇబ్బందులు పడేవారని, ఆ ఇబ్బందులను పూర్తిగా అధిగమించామన్నారు. వినికిడి లోపం ఉన్నవారికి సదరం సర్టిఫికెట్లు జారీ చేసేందుకు, ఆపరేషన్ ముందు ఆపరేషన్ తర్వాత వినికిడి సామర్థ్యాన్ని పరీక్షించేందుకు వీలుగా ఈ ఆడియో మీటర్ల ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో ఓపి అవుట్ పేషెంట్ విభాగం తనిఖీ చేశారు. ఔట్ పేషెంట్ విభాగం మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎపిఎంఎస్ ఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి, ఆర్‌ఎంఒ డాక్టర్ అనిత, కోస్టల్ ఆక్వా ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

## జిల్లా పోలీసు శాఖలో ఎస్‌సిలకు పోస్టింగ్ ఉండదా?

**-వివక్షపై సిఎం, డిజిపి, ఎస్‌సి కమిషన్‌కు బర్రే ఫిర్యాదు**

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**

తూర్పుగోదావరి జిల్లా పోలీస్ శాఖలో ఎస్‌సి అధికారులపై చూపుతున్న వివక్షపై స్వతంత్ర జనతా పార్టీ(రిపబ్లిక్) రాష్ట్ర అధ్యక్షులు బర్రే ఆనంద్‌కుమార్ సిఎం, డిజిపి, ఎస్‌సి కమిసనర్, హెచ్‌ఆర్‌సిలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఎస్‌సి జనాభా అధికంగా ఉన్న జిల్లాలో తూర్పుగోదావరి ముందు వరుసలో ఉందన్నారు. ఎస్‌సిలు సామాజికంగా కులపరమైన వివక్షతను ఎదుర్కొంటూ, ఆర్థికంగా అనేక అవస్థలను దాటుకుంటూ, ఉన్నత విద్యను అందుకోవాలన్నా, ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాలన్న ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. అలా చివరకు, ఉద్యోగాన్ని సాధించిన తర్వాత కూడా, పోస్టింగులు ఇవ్వడంలో కులపరమైన వివక్షతను చూపుతూ, వేధించడం బాధాకరమైన విషయమన్నారు. అత్యధిక ఎస్‌సి జనాభా కలిగిన, తూర్పుగోదావరి జిల్లాలోని ఈస్ట్ జోన్, నార్త్ జోన్, సెంట్రల్ జోన్, సౌత్ జోన్, సిటీ ట్రాఫిక్, సెంట్రల్ క్రైమ్ విభాగాల్లోని ఏ పోలీస్‌స్టేషన్‌లోనూ ఎస్‌ఐ స్థాయి నుంచి డిఎస్‌పి స్థాయి వరకు ఏ ఒక్కటీ ఎస్‌సిలకు కేటాయించలేదని తెలిపారు. ఒకవేళ ఎస్‌సిలకు కేటాయించాల్సి వస్తే ఆ పోస్టింగ్‌ను క్యాన్సిల్ చేసి ఖాళీగా ఉంచుతున్నారన్నారు. ఇది ఉద్దేశపూర్వక వివక్షత గానే భావించాలన్నారు. ఇలాంటి ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన, వివక్షతపూరిత అంశాలపై స్వతంత్ర జనతా పార్టీ(రిపబ్లిక్) అనునిత్యం పోరాడుతుందన్నారు. దీని వెనుక ఉన్న కుట్ర కోణాన్ని, కులపరమైన వివక్షత కోణాన్ని పరిశీలించేందుకు సమగ్ర దర్యాప్తు అవసరమన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14,15,16,17లను అనుసరించి సామాజికపరమైన న్యాయం చేస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకోవావాలని పార్టీ తరపున ఫిర్యాదు లేఖలు రాశామని తెలిపారు. చర్యలు తీసుకోకుంటు స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) ద్వారా న్యాయపోరాటానికైనా సిద్ధపడతామన్నారు. అందరికీ సమానమైన న్యాయం దక్కే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు

## 580 ఎకరాల్లో పంట నష్టం

**ప్రజాశక్తి - సామర్లకోట**

గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో సుమారు 580 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి ఇమిడిసెట్టి సత్య తెలిపారు. బుధవారం మండలంలోని నవర, పవర, గొంచాల, చంద్రంపాలెం, పండ్రవాడ, ఉండూరు గ్రామాల్లో ముంపునకు గురియైన పొలాలను ఆమె పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట పిలకల తొడిగే దశలో ఉన్నందున రైతులందరూ పొలంలో నుంచి నీరును తొలగించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. సస్యరక్షణ చర్యలకు తగిన సూచనలు పొందేందుకు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు

## వేగవంతంగా జల్ జీవన్ పనులు

**ప్రజాశక్తి - పెద్దాపురం**

మండల పరిధిలో జల జీవన్ మిషన్ నిధులతో మంచినీటి బోర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లు, ఇంటింటి కులాయి పనులు ముమ్మురంగా జరుగుతున్నాయని ఆర్‌డబ్ల్యూఎస్ మండల జెఇ అప్పలరాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దివిలిలో రూ.48 లక్షలు, ఆర్‌బి కొత్తూరులో రూ.53 లక్షలు, ఆనూరులో రూ.28 లక్షలు, సిరివాడలో రూ.9 లక్షలలు, తాటిపర్తిలో రూ.24 లక్షలు, జి.రాగంపేటలో రూ.42 లక్షలు ఉలిమేశ్వరంలో రూ.16 లక్షలతో పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన వాలు తిమ్మాపురం, కట్టమూరు, చంద్రమాంపల్లి తదితర గ్రామాలలో పైపులైన్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ పనులు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.

## మోహన్‌కృష్ణ సేవలు అభినందనీయం

**ప్రజాశక్తి - తాళ్లరేవు**

మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారిగా చింతా మోహన్‌కృష్ణ చేసిన సేవలు అభినందనీయమని ఎంపిపి రాయుడు సునీత, ఎఎంసి ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్ అన్నారు. డ్వామా పరిపాలనాధికారిగా బదిలీ అయిన ఆయనను బుధవారం ఎంపిపి సునీత అధ్యక్షతన సత్కర సభ జరిగింది. విధి నిర్వా హణలో నొప్పింపక, తానొవ్వక అన్నట్టు ఎవరిని ఇబ్బంది పెట్ట కుండా చాకచక్యంగా వ్యవహరించారని కొనియాడారు. అనంతర పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.



ఉండ్రాజవరం నుంచి వెళ్తున్న ఆహార పొట్లాల వ్యాన్

## వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి - చాగల్లు

విజయవాడలో వరద బాధితులకు తహశీల్దార్ ఎం.మెరికమ్మ ఆధ్వర్యంలో 2,500 ఆహార పొట్లాలను వ్యానులో పంపించారు. అధిక వర్షాలు, వరదల కారణంగా విజయవాడలోని సమీప ప్రాంతాలు జలమయం అయ్యాయి. నాలుగు రోజులుగా బాధితులు ముంపులో ఉన్నారు. వారి కోసం ఆహార పొట్లాలను పంపించామని ఆమె తెలిపారు.

**గోకవరం** మండలంలోని కొత్తపల్లి ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ కనకరాజు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్, హాస్టల్ విద్యార్థులు సమకూర్చిన 400 ఆహార పొట్లాలను తహశీల్దార్‌కు అందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని సెక్రటరీ నాగమణి, కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ప్రిన్సిపల్ డాక్టర్ త్రినాథరావు, వైస్ ప్రిన్సిపల్ సుజనీ, డైరెక్టర్ కె.హారిక, కె.సంతోష్, ఎ.ప్రవల్లిక, ఎ.సంతోష్ ఆదర్శ హై స్కూల్ హెచ్‌ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

**ఉండ్రాజవరం** నుంచి విజయవాడ వరద బాధితుల కోసం 2,500 బిర్యానీ ప్యాకెటుల, 5వేల తాగునీటి ప్యాకెట్లు పంపించామని తహశీల్దార్ పిఎన్‌డి ప్రసాద్ తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయం నుంచి మినీ లారీలో వీటిని విజయవాడకు పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**తాళ్లపూడి** మండలంలో వివిధ సంస్థలు, దాతల ఆర్థిక సాయంతో 2500 బిర్యానీ ప్యాకెట్లను విజయవాడ వరదబాధితులకు పంపించామని తహశీల్దార్ బి.రవీంద్రనాథ్ తెలిపారు. ఠాగూర్ కంపెనీ యాజమాన్యం రూ.40 వేలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన్‌రావు రూ.10వేలు, టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు రూ.10వేలు, మాజీ ఎంపీపీ కొప్పాక కోట్నీస్ రూ.10వేలు ఆర్థిక సాయం అందించారన్నారు. విజయవాడ వెళ్తున్న ఈ వ్యాన్‌కు కొవ్వూరు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ జెండా ఊపి ప్రారంభించారన్నారు. ఆహార పొట్లాల తయారీకి సహరించిన డిటి భారతి, గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు, ఆర్ఐ కిషోర్‌లను సబ్ కలెక్టర్, తహశీల్దార్ అభినందించారు. రెవెన్యూ అధికారులు కె.నాగేశ్వరరావు, సంజీవరావు, ప్రవీణ్, విఆర్ఎలు పాల్గొన్నారు.



గంజాయి నిందితులతో పోలీసులు

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-గోకవరం

గంజాయిని తరలిస్తున ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గంజాయిని తరలిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో రంపచోడవరం నుంచి గోకవరం వైపుగా వచ్చు వాహనాల తనిఖీ చేపట్టారు. ఇద్దరు వ్యక్తులు పల్సర్ మోటార్ సైకిల్‌పై గంజాయితో వస్తుండగా గుర్తించారు. వారి నుంచి నాలుగు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బైక్‌ను సీచ్ చేశారు. వారిని విచారించగా వారితో పాటుగా మరొక ముగ్గురు వ్యక్తులు మరో నాలుగు కేజీల గంజాయితో వస్తున్నారని తెలిపారు. అయితే పోలీసులను చూసి వారు పరారయ్యారు. గోకవరం గ్రామానికి చెందిన ముసుగు శివ, పంజా భద్రరావు లుగా పోలీసులు గుర్తించారు. వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం తరలించారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు వీరే...

**జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు ఉపాధ్యాయులకు ప్రభుత్వం పురస్కారాలు అందజేయనుంది. జిల్లాలో పలువురు ఉపాధ్యాయులు ఈ జిల్లా స్థాయి పురస్కారాలకు ఎంపికయ్యారు. ఆయా జిల్లాలో నేడు జరిగే గురుపూజోత్సవంలో పురస్కారాలను అందుకోనున్నారు.**



ఎస్.శ్రీనివాస్

**కడియం** : మండలంలోని దామిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-2లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న సబ్బతి శ్రీనివాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారని ఎంఇఒలు ఎంఎస్.మణికుమార్, వై.నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఈ సంధ్బంగా శ్రీనివాస్‌కు ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ ముద్రగడ సత్యస్వరూప, ఉప సర్పంచ్ ముద్రగడ జెమ్మి, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



విజయప్రసాద్

కడియపులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జోళ్ల సత్యసాయి విజయప్రసాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికయ్యారు. ఆయన 1995లో పి.జగన్నాథపురంలో ఉద్యోగలో చేరారు. తర్వాత మూలస్థానంలో 11 ఏళ్ల పనిచేశారు. 2010లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి పొంది వీరవరం, కడియం హైస్కూల్స్‌లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం కడియపులంకలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను హెచ్‌ఎం కె.జయలక్ష్మి, సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, విద్యాదాతలు పల్ల సుబ్రహ్మణ్యం, మార్గాని సత్యనారాయణ, పుల్లా వీర వెంకట్రావు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు.



వై.శ్యామలకుమారి

**గండేపల్లి** : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మురారి నంబర్-3 పాఠశాల ఉపాధ్యాయురాలు యాశలపు శ్యామలకుమారి ఎంపిక అయినట్లు ఎంఇఒ కెహెచ్.నాయక్ తెలిపారు. మండలంలో 2021 జనవరి నుంచి సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ విద్యా బోధన, ప్రభుత్వ పథకాల అమలు, నాడు నేడు కార్యక్రమాలు అన్నిటిని సమర్ధవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులు, వారి తల్లీదండ్రులతో ప్రశంసలు అందుకున్నారని అన్నారు.




ఎ.జోగిరాజు

**గోకవరం** : గోకవరం మండలం వెదురుపాకకి చెందిన ఆరుగొల్లి జోగిరాజు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన వెదురుపాక ఎంపీ యూపీ పాఠశాల హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి ఉన్నత విద్యాశాఖ అధికారులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

**రౌతులపూడి** : మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. స్థానిక జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కోళ్ల రాంబాబు, స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.సింహాచలం, దిగువ దారపల్లి ఉపాధ్యాయులు యమలపల్లి రాజు ఎంపికయ్యారని ఎంఇఒ గాడి కొండబాబు తెలిపారు.

**కరప:** నలుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. నడకుదురు జడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయుడు వాకాడ వెంకటరమణ, యండమూరి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బి.పద్మావతి, గొర్రిపూడి జడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయురాలు వై.సువర్చల దేవి, కరప హైస్కూల్ ఉపాధ్యాయులు సిహెచ్.కృష్ణ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.



జి.నాగలక్ష్మి



ఎన్.రఘురామయ్య



సత్యనారాయణమూర్తి

**మామిడికుదురు** : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు మామిడికుదురు మండలం నుంచి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారని ఎంఇఒ లక్ష్మీనారాయణ తెలిపారు. ముత్యాల పాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కెవివి.సత్య నారాయణమూర్తి, గోగన్నమఠం యుపి స్కూల్ ఉపాధ్యాయురాలు జి.నాగలక్ష్మి, మగటపల్లి హై స్కూల్ ఉపాధ్యాయులు ఎన్.రఘురామయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపికయ్యారు. వీరు అమలాపురం విద్యాశాఖ కార్యాలయంలో జరిగే కార్క్రమంలో ఈ పురస్కారాలు అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఎంఇఒలు, తోటి ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు అభినందించారు.



టి.లీలాకుమారి

**కపిలేశ్వరపురం** : కపిలేశ్వరపురం మండలం నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు టి.లీలాకుమారి ఎంపికైంది. మండలంలోని వల్లూరు ఎంపిపి-నెం1 పాఠశాలలో ఆమె ఎస్‌జిటిగా విధులు నిర్వహిస్తున్నారని ఎంఇఒ కె.తాతారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.





**కాజులూరు** : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురిని ఎంపిక చేసినట్లు ఎంఇఒ ఎస్.డేవిడ్ తెలిపారు. బుధవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాజులూరు జడ్‌పి పాఠశాల హెచ్‌ఎం కృష్ణమూర్తి, స్కూల్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, పెనుమళ్ళ జడ్‌పి పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, కుయ్యేరు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సాంసంన్‌లను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. కాకినాడలో గురువారం జరిగే ఉపాధ్యాయ దినోత్సవంలో అవార్డులు అందుకుంటారని తెలిపారు.







డి.అన్నపూర్ణ



రత్నకుమారి



సూర్యనారాయణ



గంగాధరరావు

**పెద్దాపురం** : మండల పరిధిలో నలుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారని ఎంఇఒలు శర్మ, చౌదరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విట్ కర్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.రత్నకుమారి, రాయ భూపాలపట్నం, చదలాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు దువ్వూరి అన్నపూర్ణ, ఎం సూర్యనారాయణ, ఉలిమేశ్వరం ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.గంగాధరరావు జిల్లా స్థాయి అవార్డులకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భగా వారికి ఎంఇఒలు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు, తోటి ఉపాధ్యాయలు, గ్రామపెద్దలు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



సిహెచ్.నాగేంద్ర



పద్మసుజాత



పి.సుభాషిణి

**తాళ్లపూడి** : ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు తాళ్లపూడి మండలం నుండి ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. పెద్దేవం జడ్‌పిహెచ్ స్కూల్ హెచ్‌ఎం సిహెచ్.నాగేంద్ర, అన్నదేవరపేట జడ్‌పిహెచ్ స్కూల్ హెచ్‌ఎం డి.పద్మసుజాత, వేగేశ్వరపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు పి.సుభాషిణి అవార్డులకి ఎంపికయ్యారు. ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు, ప్రధాన కార్యదర్శి పి.సువర్ణరాజు, మండల అధ్యక్షులు పి.రఘువీర శాస్త్రి, ప్రధాన కార్యదర్శి వై.శంకరం, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

**సామర్లకోట** : మండలం నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి నలుగురు ఎంపికయ్యారని ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కాపవరం మండల పరిషత్ పాఠశాల హెచ్‌ఎం అద్దంకి వెంకన్నబాబు, వేట్లపాలెం మండల పరిషత్ నెంబర్ -1 పాఠశాల ఉపాధ్యాయుని కె.బాలరామ్‌చౌదరి, ఉండూరు జడ్‌పిహెచ్ఎస్ ఉపాధ్యాయుడు ఆర్‌వి.రమణమూర్తి, సామర్లకోట గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ఎస్.దేవప్రసాద్ ఎంపికయ్యారని తెలిపారు. అలాగే మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా వేట్లపాలెం దుర్గానగర్ పాఠశాలకు చెందిన పులపకూర నాగమణి, మేడపాడు గాంధీనగర్ పాఠశాలకు చెందిన కొడాలి విద్యావాణి, గొంచాల నెంబర్-1 పాఠశాలకు చెందిన బిఎస్ఎన్.మూర్తి, ఉండూరు నెంబర్-1 పాఠశాలకు చెందిన ఎం.ఇజ్రాయెల్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్టు వారు తెలిపారు.

## రాజమహేంద్రవరం అర్బన్ నుంచి ఏడుగురు ఉపాధ్యాయుల ఎంపిక

**రాజమహేంద్రవరం** : రాజమహేంద్రవరం అర్బన్ నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఏడుగురు ఎంపికయ్యారని డిఇ బి.దిలీప్‌కుమార్ తెలిపారు. ప్రధానోపాధ్యాయుల విభాగంలో శ్రీ నాగరాజా నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టి.చక్రధర్, జాంపేట లూథరన్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎన్.మేరీపెరల్స్, స్కూల్ అసిస్టెంట్స్ విభాగంలో ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎఎల్.నరసింహారావు, శ్రీనివాస రామానుజన్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎ.సూరిబాబు, ఎస్‌జిటి విభాగంలో సీతంపేట పంతం సత్యనారాయణ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బి.చైతన్య కుమార్, సెంట్ జాన్స్ రివర్ డేల్ ఉపాధ్యాయిని టిఎస్.సరోజినీదేవి, గాంధీపురం-2 నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు దాసరి శివసత్యమూర్తి ఎంపికయ్యారని తెలిపారు.



టి.చక్రధర్



ఎన్.మేరీపెరల్స్



ఎఎల్.నరసింహారావు



ఎ.సూరిబాబు



బి.చైతన్యకుమార్



టిఎస్.సరోజినీదేవి



డి.శివసత్యమూర్తి

## కృపావతికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**రాజమహేంద్రవరం రూరల్ :** కోరుకొండ మండలం కాపవరం ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయిని వి.కృపావతికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చింది. ఆమె 1998లో ఎస్.యానాం ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయినిగా చేరారు. కూనవరం, దోసకాయలపల్లి ప్రాంతాల్లో పనిచేశారు. టిఎల్ఎం తయారీలో రాష్ట్ర స్థాయి ప్రశంసలు అందుకున్నారు. 2015లో మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. 2024లో జిల్లా విద్యాశాఖ నిర్వహించిన ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్‌గా శిక్షణ పొందారు. ఉత్తమ అవార్డుకు ఎంపికైన కృపావతిని ఎంఇఒ కుశలవ దొర, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.



# జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ప్రత్యేక అనుబంధం



# గురువులే... మార్గదర్శకులు



## నేడు ఉపాధ్యాయుల దినోత్సవం

ప్రజాశక్తి- కడియం

'నాకు గురువు గోవిందుడు ఒకేసారి ఎదురైతే... నేను ముందు గురువుకే నమస్కారం చేస్తాను, ఎందుకంటే నాకు గోవిందుడుని దర్శింపజేసినవాడు గురువే కాబట్టి' అన్నారు కబీర్. మన భారతీయ సంస్కృతిలో గురౌన్నత్య మదీ! తల్లిదండ్రుల తరువాత అంతటి మహోన్నతస్థానం గురువులకే దక్కింది. నాలుగు గోడల మధ్య భావి సమాజాన్ని తయారు చేసే రూపశిల్పి గురువు. సమాజాన్ని నడిపించే ఛోదకుడు గురువు. మట్టి ముద్దను సుద్దులు పంచే బుద్ధునిగా ప్రవచించినా, ప్రాణంపోసే వైద్యుడిగా మలచినా అది గురువుకే సాధ్యం. పిల్లలకి తల్లిదండ్రులు భౌతికంగా జన్మనిచ్చినా జ్ఞానాంకురాలు నాటి మనో చైతన్యంతో మరో పుట్టుకనిచ్చేది గురువులే. ఉపాధ్యాయ స్థానం నుంచి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థానాన్ని అలంకరించగా, రాష్ట్రపతి పదవీ బాధ్యతలు పూర్తయిన తరువాత స్వర్గీయ ఎపిజె అబ్దుల్ కలాం బోధనా వృత్తిని ఎంచుకున్నారు. స్వర్గీయ శంకర్ దయాళ్ శర్మ కూడా రాష్ట్రపతి పదవీ బాధ్యతలు ముందు పూణే కళాశాలలో పాఠాలు చెప్పేవారు. నిరంతర అక్షర యజ్ఞంతో పాఠ్య బోధనతో సమాజంలో విద్యా సుగంధాలు విరబూయించి, జ్ఞాన తేజాలు వెలిగించే స్ఫురదీప్తులు గురువులు. తొలితరం విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ మైసూరులో ఉపాధ్యాయునిగా పనిచేసి అక్కడ నుంచి ఉద్యోగోన్నతిపై కోల్‌కతాకు ప్రొఫెసర్‌గా వెళ్లేప్పుడు ఆయన్ని దూరమౌతున్నందుకు శిష్యులు ఎంతో బాధపడ్డారు. గుర్రపు బండిని పూలతో అలంకరించి అందులో ఆయన్ని కూర్చోబెట్టి రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే స్వయంగా లాక్కుంటూ తీసుకెళ్లి గురుభక్తి చాటుకున్నారు. ఉపాధ్యాయుడనేది ఉత్త ఉద్యోగం కాదు విలువలతో కూడిన, సామాజిక బాధ్యత కలిగిన ఒక గౌరవప్రదమైన వృత్తి. ఒక ఇంజినీర్ తప్పు చేస్తే ఒక కట్టడం కూలిపోతుంది. ఒక వైద్యుడు పొరబాటు చేస్తే కొందరు రోగులకు ప్రాణాపాయం సంభవించవచ్చు కానీ ఒక గురువు లోటు జరిగితే ఏకంగా ఒకతరమే పాడౌతుంది. అందుకే మనదేశంలో గురువుకి అంత సర్వోన్నత గౌరవం.

సంస్కృతి, చరిత్ర, జ్ఞానాన్ని తరతరాలకి అందించే వారధి, సమాజాన్ని తయారుచేసే మేథో సారథి గురువే. అందుకే మేధావులు సభగా అభివర్ణించే శాసనమండలిలో ఎనిమిదోవంతు సభ్యులను ఎన్నుకునే ఓటు హక్కు భారత రాజ్యాంగం గురువులకే ఇచ్చింది.

**గురువులకు పురస్కారాలు**

రాష్ట్రపతి భవన్‌లో... సర్వోన్నత సత్కారం.. గురువులకు విశిష్ట పురస్కారం. ఏటా భారత ప్రభుత్వం అంకిత భావంతో పనిచేసిన ఆదర్శ గురువులను ప్రభుత్వం సత్కరిస్తోంది. ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన లబ్ధప్రతిష్టులైన ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవవేళ సెప్టెంబర్ 5న ఢిల్లీలో ఈ కార్యక్రమం కన్నుల పండుగగా జరుగుతుంది. దేశంలో అన్ని రాష్ట్రాలనుంచి ఎంపికైన గురువులను సత్కరిస్తారు. రాష్ట్రపతి లేదా ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను అవార్డు గ్రహీతలు కుటుంబ సమేతంగా ఢిల్లీకి విమాన రాకపోకల సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. పురస్కారం అందుకోబోయే అధ్యాపకులు మూడురోజుల ముందునుంచీ ఆతిథ్యం చక్కటి లభిస్తుంది. అడుగడుగునా స్వాగత సన్నాహాలతో రాజధాని ఐదు నక్షత్రాల హోటల్‌ల్లో బస ఏర్పాట్లు ఉంటాయి. దేశం నలుమూలల నుంచీ వచ్చే ఉపాధ్యాయులు, వారి భాషలు, యాసలు, సంస్కృతీ సంప్రదాయాల కలయికతో అక్కడ సరికొత్త భారతీయ గురుతత్వ బంధాలేర్పడతాయి. తొలి రోజు సాయంత్రం మానవ వనరులశాఖ అధికారులు ఆధ్వర్యంలో జరిగే 'గెట్ టు గెదర్' భారత అధ్యాపక వాణైమోగుతుంది. రెండోరోజు కుటుంబ సమేతంగా ఢిల్లీ ప్రత్యేక బస్సుల్లో నగర సందర్శన ఉంటుంది. రాజధాని సందర్శనా యాత్ర తరువాత

విజ్ఞాన్ భవన్‌లో తరువాత రోజు జరగబోయే అవార్డు బహుకరణ ట్రయిల్ కార్యక్రమం ఉంటుంది. చివరి రోజు రాష్ట్రపతి లేదా ఉపరాష్ట్రపతి చేతులమీదుగా విజ్ఞాన్ భవన్ లో అవార్డు బహుకరణ జరుగుతుంది. సాలువా కప్పి, బంగారు పతకం, ప్రశంసాపత్రం అందిస్తారు. రూ.50వేల నగదు బహుమతి అందిస్తారు. అందిస్తారు.అలాగే రాష్ట్రంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులను పురస్కారాలతో గౌరవిస్తారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా 'టెల్లపూడి'



ప్రజాశక్తి- కడియం

తూర్పుగోదావరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టెల్లపూడి సత్యనారాయణ ఎంపికయ్యారని జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు బుధవారం ప్రకటనలో తెలిపారు. సత్యనారాయణ 1996లో సత్యనారాయణ స్కూల్ అసిస్టెంట్‌గా గొల్లప్రోలు మండలం తాటిపర్తి ఉన్నత పాఠశాలలో విధుల్లో చేరారు. కడియపులంక, కడియంలో 14 ఏళ్ల పాటు పనిచేశారు. అనంతరం కందికుప్ప హెచ్ఎంగా, కాట్రేనికోన మండలం ఇన్‌ఛార్జి ఎంఇఒగా ఐదేళ్లపాటు సేవలందించారు. చెముడులంకలో ఐదేళ్లు పనిచేశారు. 2021 నుంచి కడియం ఉన్నత పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే స్వర్ణాంధ్ర సేవా వృద్ధుల ఆశ్రమానికి కొన్నేళ్లు సెక్రెటరీగా, ప్రస్తుతం యాక్టివ్ మెంబర్‌గా కొనసాగుతున్నారు. పదిసార్లు రక్తదానం చేసి ఉత్తమ రక్తదాత అవార్డును పొందారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు ఎంఇఒలు నాగేశ్వరరావు, మణికుమార్, ఉపాధ్యాయులు గొల్లపల్లి సత్యనారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

## ఏలేశ్వరం నుంచి ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలం నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని ఎంఇఒ బి.అబ్బాయి తెలిపారు. ఏలేశ్వరం ఎంపిపి పాఠశాలకు చెందిన దేశెట్టి రామలక్ష్మి, లింగంపర్తి జడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయుడు జి.మురళీకృష్ణారావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. అవార్డులపట్ల ఆయా గ్రామాల సర్పంచులు, సహచన ఉపాద్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆదర్శనీయుడు గొల్లపల్లి మాస్టారు

ప్రజాశక్తి- కడియం

పిల్లలందరూ గురువుగారని, తోటి ఉపాధ్యాయులు గురువా అంటూ గౌరవంగా పిలుచుకునే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణ బోధనలోనే కాదు సేవా కార్యక్రమాల్లోనూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



తెలుగుబాషా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ నుంచి పురస్కారం అందుకుంటున్న సత్యనారాయణ

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గొల్లపల్లి సత్యనారాయణ 1995 జూలై 1న గొల్లవిల్లిలో ఉపాధ్యాయ జీవితాన్ని ప్రారంభించారు. ర్యాలి, జేగురుపాడు గ్రామాల్లో పనిచేశారు. ప్రస్తుతం కడియంలో పనిచేస్తూ మంచి గుర్తింపు పొందారు. తెలుగు బోధనలో గొల్లపల్లిది ప్రత్యేక శైలి. ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో పాఠ్యాంశాలకు వీడియోలు తయారీ, డిఆర్‌పి, ఆర్‌పిగా ఉపాధ్యాయులకు శిక్షణ తరగతుల నిర్వహణ, తేనె తెలుగు యూట్యూబ్ ఛానల్ ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే వీడియోలు చిత్రీకరణ వంటి అనేక ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

ఆయన ఎక్కడ పని చేస్తే అక్కడ పాఠశాలలకు మౌలిక వసతులు సమకూర్చడంలో దిట్ట. దాతల నుంచి విరాళాలు సేకరించి బెంచీలు, కుర్చీలు, మైక్ సెట్లు, బీరువాలు సమకూర్చడమే కాకుండా తన సొంత డబ్బులు సుమారు రూ.1.70 లక్షలతో వివిధ సందర్భాల్లో విరాళంగా ఇచ్చారు. తాను చదువుకున్న కడియం మండలం మురమండ ఉన్నత పాఠశాలకు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.25 వేల వితరణ ఇచ్చారు. పేద విద్యార్థికి రూ.6 వేలతో సైకిల్, ఇంటర్ విద్యార్థులకు రూ.10వేల విలువైన పాఠ్యపుస్తకాలు, ఇద్దరూ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు రూ.10వేలు, వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులకు మూడేళ్లుగా నిత్యావసర సరుకులను అందిస్తున్నారు.



'మీలో ఎవరు మేధావి' పేర మండల స్థాయిలో డిజిటల్ క్విజ్ పోటీలు నిర్వహించి రూ.10వేలు బహుమతులుగా ఇచ్చారు. బడిబాట, బాలికా సంరక్షణ, రాజ్యాంగ దినోత్సవాలు, విద్యా, ఆరోగ్య, జనాభా, ఓటర్ల దినోత్సవం వంటి సమయాల్లో అవగాహనా సదస్సులు, ర్యాలీలు నిర్వహించడం ఈయన ప్రత్యేకత. అలాగే స్కౌట్, రెడ్ క్రాస్ నోడల్ టీచర్, గ్రీన్ కోర్ ఉపాధ్యాయునిగా జన విజ్ఞాన వేదిక కార్యదర్శిగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులను విజేతలుగా పలుమార్లు నిలిపారు. రాష్ట్ర స్థాయి కళా ఉత్సవాల్లో ద్వితీయ, తతీయ స్థానాలు, ఖాదీ ఉత్సవాల్లో రాష్ట్ర వ్యాస రచన, వక్తత పోటీలకు విద్యార్థులకు పంపించారు. ఆయన 2010లో జిల్లా, 2022లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలందుకున్నారు. లయన్స్ క్లబ్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, పలువురు ప్రముఖులతో సత్కారాలు అందుకున్నారు.

ఉన్నదానితో సంతృప్తి పడటం ఉత్తమం... మనకున్న జ్ఞానం చాలు అని భావించడం అజ్ఞానం
- డాక్టర సర్వేపల్లి రాధాకృష్ణ

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
టి.ఎస్.పి. & బి.టి.ఆర్. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
మురమండ, కడియం మండలం
అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని దీక్షలో.. ఉన్నత విలువలతో అత్యుత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
బి.సుధ జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
యాసలపు శ్యామలకుమారి
మురారి ఎం.పి.పి.పి. స్కూలు
నెం.3 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
దుళ్ల, కడియం మండలం
ఎందరెందర్నో ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుతూ తానుమాత్రం అదే స్థాయిలో ఉంటూ ఆనందపడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో తల్లిదండ్రుల తరువాత స్థానాన్ని బాధ్యతగా చేపట్టే తోటి ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ...
పి.సంధ్యారాణి, జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
కడియపులంక, కడియం మండలం
అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని దీక్షలో.. ఉన్నత విలువలతో అత్యుత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
కె.జయలక్ష్మి జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
మా మేనల్లుడు శ్రీ నెమ్మాది సింహాచలం (బలరామ్) కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం తరపున జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కాబడి నేడు కాకినాడ జె.ఎన్.టి.యు. అలుమ్ని ఆడిటోరియం నందు అవార్డు అందుకోబోతున్న శుభసందర్భంగాఇవే మా ఆశీస్సులు మరియు శుభాకాంక్షలు...
ఎన్.సింహాచలం, SGT
ఎం.పి.పి.స్కూల్, కోట వీధి, రౌతులపూడి
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు
మొలగజ్జెల ఆనందరావు & సన్స్
అంబేద్కర్ నగర్, యానాం
కుమార్తె: నెమ్మాది శ్యామ సుందరి, మనుమలు: విన్ని & అభి

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి శ్రేయోభిలాషి
సామర్లకోట, కాకినాడ జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
తాండ్ర శ్యాంసుందర్
గెజిటెడ్ హెడ్మాస్టర్
శ్రీ తోట గోపాలకృష్ణ మునిసిపల్ హైస్కూల్, సామర్లకోట, కాకినాడ జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
వై.రాజులు, SGT
జి.పి.ఎస్., డి.ధారవల్లి, ఎం.ఇ.ఒ., రౌతులపూడి

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
వేమగిరితోట, కడియం మండలం
ఎందరెందర్నో ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దుతూ తానుమాత్రం అదే స్థాయిలో ఉంటూ ఆనందపడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో తల్లిదండ్రుల తరువాత స్థానాన్ని బాధ్యతగా చేపట్టే తోటి ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ...
బి.వి.ప్రకాష్ H.M. (Fac)
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
మాధవరాయుడుపాలెం, కడియం మండలం
అక్షరం అలయం... అక్షరం ఆయుధం అక్షరం ఆశయం... అక్షరం అక్షయం అక్షరాలను నిత్యం చేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఐ.వి.వి.ఎస్.ఆర్.ప్రసాదరావు జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
ఎ.వి.ఆర్. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
కడియం, కడియం మండలం
అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని దీక్షలో.. ఉన్నత విలువలతో అత్యుత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
టి.సత్యనారాయణ జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
బి.ఎస్.ఎన్. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
వీరవరం, కడియం మండలం
అధ్యాపక వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప తత్వవేత్త డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎన్.వి.కె.విశ్వనాథం జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జి.వి.కె. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
జేగురుపాడు, కడియం మండలం
విద్యకునేర్పి విజ్ఞానం, వివేకం నింపిన నాగరికత నేర్పించి, మన జీవితానికి అర్థం తెలిపి, మనకు విలువలను పెంచి మన జీవితంలో మానవత్వపు వెలుగులు నింపిన తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు
మందపల్లి సురేష్, జి.హెచ్.ఎం.
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
UTF
ఆంధ్రప్రదేశ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
కడియం మండల శాఖ
అధ్యాపక వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప తత్వవేత్త డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా తోటి ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శభాకాంక్షలు తెలుపుతూ...,
కె.లక్ష్మణకుమార్ గౌరవ అధ్యక్షులు | వి.వి.యస్.యన్.శాస్త్రి అధ్యక్షులు | ఎ.దొరబాబు సహ అధ్యక్షులు
శ్రీమతి యమ్.వనజ సహ అధ్యక్షురాలు | బి.అబ్బాయి ప్రధాన కార్యదర్శి | వి.హనుమంతరావు కోశాధికారి
కార్యదర్శులు: ◆ శ్రీమతి జి.స్వర్ణకుమారి ◆ సిహెచ్.వీరభద్రరావు ◆ పి.వి.వి.గోపాలకృష్ణ ◆ పి.గంగరాజు ◆ బి.నాగేశ్వరరావు ◆ డి.మల్లిఖార్జునరావు, ◆ శ్రీమతి యమ్.బ్యూలా రత్నం ◆ కె.సుబ్బారావు ◆ ఎ.వి.నరసింహమూర్తి
జిల్లా కౌన్సిలర్లు: ◆ యమ్.యన్.ఫ్లోరెన్స్ ◆ శ్రీమతి కె.కల్పన ◆ బి.ఆనంద విజయకుమార్ ◆ వై.సూరిబాబు ◆ బి.వీరప్రకాష్ ◆ యమ్.విష్ణుప్రసాద్
◆ డి.వి.వీరభద్రరావు, మండల ఆడిట్ కన్వీనర్
◆ ఇ.వి.వి.ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, మండల బాధ్యులు, జిల్లా కోశాధికారి
◆ శ్రీమతి యన్.అనిత, రాష్ట్ర కౌన్సిలర్